నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

బుధవారం 22 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 22, 2023
JAGTIAL
పేజీలు : 12
PAGES

# నేను మీ బిడ్డను

..12లో

వెల్గటూర్: కోటిలింగాలలో ఓటు అభ్యర్థిస్తున్న ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్

- ఆశీర్వదించండి.. అండగా ఉంటా
- నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుత
- ఏ సమస్య ఉన్నా చెప్పండి.. పరిష్కరిస్తా
- ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- కోటిలింగాలలో ప్రజా ఆశీర్వాద యాత్ర





## మూడు గంటలు వద్దు.. వాడూ వద్దు

24 గంటల నాణ్యమైన కరెంట్ ఉన్నది. ఉచితంగా వస్తంది. ఎప్పుడంటే అప్పుడు పొలానికి నీళ్లు పెట్టుకుంటున్నం. ఇంత మంచిగ ఎవుసం నడువంగ కాంగ్రెస్సోడు 3 గంటల కరెంట్ అంటున్నడు. వానికి ఏమైనా తెలివున్నదా..? ఎకురమైనా పారుతదా..? కొంచెం సోయి ఉండి మాట్లాడాలి. ఇంకా 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాలంటున్నరట. అంత పెద్ద మోటర్లు పెట్టుకుంటే వ్యవసాయం చేసినట్టే. లక్షలు ఖర్చు పెట్టుకోవాల్సి వస్తది. చిన్న, సన్నకారు రైతులు ఎక్కడి నుంచి మోటర్లు కొనుక్కుంటారు. రైతులు 3, 5 హెచ్‌పీ మోటర్లతోనే ఎవుసం చేస్తున్నరు. నీళ్ల ఎల్లుబాటును బట్టి 2 నుంచి 4 గంటల్లో ఎకరం పారించుకుంటున్నరు. రేవంత్‌కు ఎద్దు ఎరుకనా..? ఎవుసం ఎరుకనా..? నోటికి ఏదొస్తే అది అంటా అంటే నడువది. ఆ మూడు గంటల కరెంట్ వద్దు. వాడూవద్దు. ఇప్పుడే మాకు మంచిగుంది.

**- క్యాస తిరుపతిరెడ్డి, రైతు, ఎలక్ట్రీషియన్, బతికపల్లి(పెగడపల్లి)**

# నువ్వద్దు.. నీ కరెంటద్దు

## కాంగ్రెస్‌ను నమ్మితే నిండా మునుగుడే

- యాభై ఏండ్లలో చేసిందేమీ లేదు
- ఇప్పుడొచ్చి మళ్లీ మాయమాటలు చెబుతున్రు
- పూటకో మాటతో ఆగం చేస్తున్రు
- మూడు గంటల కరెంట్‌తో ఎకురమైనా తడుస్తదా..
- 10 హెచ్‌పీ మోటర్లతో ఏం ఫాయిదా..
- మమ్మల్ని అప్పుల పాలు చేసేందుకేనా..
- ఒక్కో రైతు లక్ష రూపాయలు ఎక్కన్నుంచి తెస్తడు
- స్పష్టం చేస్తున్న రైతులోకం

'కాంగ్రెసోళ్లకు ఎద్దెర్కనా.. ఎవుసమెర్కనా..? ఎవుసం చేసెటోళ్లకైతే రైతుల బాధలు తెలుస్తయి. వీళ్లకేం తెలుస్తయి? అందుకే ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్రు. మూడు గంటల కరెంట్ చాలంటున్రు. ఎట్ల సాధ్యమంటే మళ్లీ 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటున్రు? ఒక్కో రైతు రూ.లక్ష ఖర్చు వెట్టి పెద్ద మోటర్ కొనాలా..? వాటితో మాకు ఏం ఫాయిదా..? మాపై భారం వేసి అప్పుల పాల్జేసేందుకేనా..? యాభై ఏండ్లు అధికారంల ఉండి ఏం చేయలె. ఓ కరెంట్ సక్కగియ్యలె. నీళ్లియ్యలె. పంటలు ఎండుతున్నా పట్టించుకోలె. ఆఖరుకు రైతు సచ్చిపోయినా ఆ కుటుంబాన్ని ఆదుకోలె. ఇప్పుడేమో పూటకోమాట చెప్పి పరేషాన్ చేస్తున్రు. వాళ్లను నమ్మద్దు.. వాళ్ల కరెంట్ అసలే వద్దు' అని జిల్లా రైతులు కుండబద్ధలు కొడుతున్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ నాయకులు చెబుతున్న మాయమాటలపై మండిపడుతున్నారు. ఏ పార్టీ అయినా ప్రజలకు మేలు చేసేలా మాట్లాడాలే గానీ, ఇలా ఆగం చేయద్దని సూచిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెబుతామని హెచ్చరిస్తున్నారు.

**- కరీంనగర్, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**



..మధ్యపేజీలో

# ధరణి ఎత్తేస్తే దోపిడే..




- మళ్లీ ఎనకటి 'కాలం' వస్తది
- పైరవీకారులు రాజ్యమేలుతరు
- లంచావతారులు పుట్టుకొస్తరు
- పహాణీ కావాలన్నా కాళ్లరిగేలా తిప్పకుంటరు
- భూముల పంచాయితీలు మొదలైతయ్
- రైతులను కాంగ్రెస్ ముంచాలని చూస్తున్నది
- ఆ పార్టీ నాయకులను నమ్మేది లేదు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతన్నలు

ధరణిని ఎత్తేస్తే మళ్లీ దోపిడీ మొదలైతదని, మళ్లీ ఎనకటి కాలం వస్తదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైరవీ కారులు రాజ్యమేలుతారని, లంచావతారులు పుట్టుకొస్తారని మండిపడుతున్నారు. పహాణి కావాలన్నా కాళ్లరిగేలా తిప్పుకుంటారని, ఒకరి భూమి మరొకరికి రాసి రికార్డులు తారుమారు చేస్తారని, దీంతో భూముల పంచాయితీలు మళ్లీ మొదలవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధరణితో అప్పటి బాధలన్నీ తొలగిపోయి సంతోషంగా ఉన్నామని, భూమి పత్రాలు ఆన్‌లైన్‌లో భద్రంగా ఉన్నాయని, రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు సులువుగా జరుగుతున్నాయని, పహాణిలు నిమిషాల్లో తీసుకుంటున్నామని స్పష్టం చేస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు మళ్లీ పాత 'కాలం' తీసుకువచ్చి రైతుల మధ్య గొడవలు పెట్టించి, నిండా ముంచాలని చూస్తున్నారని, వారిని నమ్మేది లేదని మండిపడుతున్నారు.

**- కరీంనగర్, నవంబర్ 21(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

## కౌలు చట్టం తెచ్చి కొట్లాట పెడుతరా..?



కాంగ్రెస్ మళ్లీ పాత కథే చెబుతుంది. కౌలుదారు చట్టం తెచ్చి కొట్లాటలు పెట్టాలని చూస్తంది. చట్టం తెస్తే రైతులకు కష్టాలు తప్పవు. ఉద్యోగ రీత్యా, మరే కారణాలతో ఇతర ప్రాంతాల్లో ఉండే రైతులు, గ్రామంలోని ఇతర రైతులకు కౌలుకు ఇస్తున్నరు. కానీ, కౌలుదారు చట్టం చేస్తే వారికి ఒప్పందం రాసి ఇవ్వాల్సి ఉంటది. అలా రాస్తే భూ యాజమానికి ఇబ్బందులు వస్తయి. ఆ ఒప్పందాన్ని అడ్డం పెట్టుకొని భూమికి అడ్డు తగిలే ప్రమాదముంటుంది. అనేక రకాల సమస్యలు వస్తయి. ఇక భూ యజమాని పోలీస్‌స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరుగాల్సిన పరిస్థితి వస్తది. ఈ కథ ఎందుకని రైతులు కూడా భూమిని కౌలుకు ఇవ్వరు. పడావే ఉంటయి. అందరికీ నష్టమే. ప్రస్తుతం ఉన్న ధరణితో భూ యజమానులకు సర్వహక్కులు ఉన్నయి. ఎలాంటి ఇబ్బంది లేకుండా హాయిగా భూమిని కౌలుకు ఇచ్చుకుంటున్నరు. కాంగ్రెస్‌ను అధికారంలోకి రాకుండా చేయాలి.

**- అనంతుల తిరుపతిరెడ్డి, రైతు, నంచర్ల (పెగడపల్లి)**

## కాంగ్రెస్, బీజేపీ రెండూ రెండే

..12లో




మెట్‌పల్లి: చావిడి వద్ద మాట్లాడుతున్న కోరుట్ల అభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల, చిత్రంలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

- వాళ్లవన్నీ ఝూటా మాటలే
- నమ్మితే మునుగుతరు
- స్థానికుడు కావాలా.. స్థానికేతరుడు కావాలా..
- ఆలోచించుకోండి
- అభివృద్ధి, సంక్షేమానికే ఓటేయండి
- కోరుట్ల అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- మెట్‌పల్లి పట్టణంలో రోడ్‌షో

..12లో

## కరెంట్ కష్టాలు కావాలా.. సాగు సంబురం కావాలా..



బీర్‌పూర్ మండలం తుంగూర్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న జగిత్యాల అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్

- ఏది కావాలో మీరే నిర్ణయం తీసుకోండి
- నాడు ప్రతి ఇంటికి ఒక టార్చిలైట్ ఉంటుండె
- స్వరాష్ట్రంలో 24 గంటల కరెంట్ ఇస్తున్నం
- కాంగ్రెస్ వస్తే ఎవుసానికి మూడు గంటల కరెంట్ పక్కా
- మరోసారి ఆశీర్వదించండి
- జగిత్యాల అభ్యర్థి డాక్టర్ ఎం సంజయ్ కుమార్